క్లుప్తంగా

'భగీరథ' పనులు త్వరగా పూర్తి చేయాలి



మహబూబాబాద్: మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మిషన్ భగీరథ పనులపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

అన్నదాతకు సన్మానం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి మందిరంలో నిర్వహిస్తున్న అన్నదానానికి సహకరించిన నారాయణరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులను గురువారం అన్నదాన కమిటీ సభ్యులు సన్మానించారు. షిర్డీ సాయి అన్నదాన కమిటీ నిర్వాహకులు కుంచారపు నారాయణమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేస్తుండగా దాతలు విరాళాలను అందజేస్తున్నారు. కార్యక్రమంలో షిర్డీ సాయి అన్నదాన కమిటీ సభ్యులు, సాయి మందిర సేవా ట్రస్ట్ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీపీకి ఆర్థిక సాయం

కురవి: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఎంపీపీ గుగులోత్ పద్మావతి–రవినాయక్ దంపతులకు వీరభద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రామునాయక్ రూ.50వేలు అందజేశారు. గురువారం మండలంలోని ఎంపీపీ స్వగ్రామమైన మేఘ్యాతండాకు వెళ్లి సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, లాలయ్య, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమేష్, రామచంద్రయ్య, తుకారంనాయక్, యతిరాజ్, శక్రు నాయక్, మధు పాల్గొన్నారు.

స్థానం మారిన సంత

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారాంతపు సంతను, గురువారం మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే సెంటర్ సమీపంలోని రోడ్డు పక్కకు మార్చారు. ఇంతకాలంగా మార్కెట్‌కు వెళ్లే రోడ్డు పక్కన స్థలంలో సంతను నిర్వహించారు. కాగా, ఆ సంతను జ్యోతిరావుపూలే సెంటర్ నుంచి ఫ్లైఓవర్ వైపునకు వెళ్లే ప్రధాన రహదారి పక్కకు మార్చారు. ప్రధాన రహదారికి ఇరువైపులా చిరువ్యాపారులు కూరగాయాలు, ఇతర వస్తువుల అమ్మకాలను జరిపారు. ఇదే సెంటర్ సమీపంలో మేకలు, గొర్రెల క్రయవిక్రయాలకు స్థలం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారికి ఇరువైపులా సంత ఏర్పాటు చేయడంతో, ప్రతి వారం రోడ్డుపై రద్దీతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

శుభకరం శ్రీసుదర్శన యజ్ఞం

మహబూబాబాద్ రూరల్: శ్రీరుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం శ్రీసుదర్శన యజ్ఞం చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు లక్ష్మీనారాయణాచార్యులు మాట్లాడుతూ.. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో కొలువై ఉన్న స్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విలసిల్లుతున్నారన్నారు. సంతాన వేణుగోపాలస్వామిగా కూడా ఈ స్వామి వారు పేరెన్నికగన్నారని తెలిపారు. స్వామి వారి సేవలో తరించిన భక్తులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం తప్పక లభిస్తుందన్నారు.

విప్లవకారుల త్యాగాలు మరువొద్దు

కొత్తగూడ: విప్లవకారుల త్యాగాలను మరువొద్దని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు సాధినేని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సీనియర్ నాయకురాలు బేబక్క సంతాప సభలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణంలో బేబక్క కృషిని కొనియాడారు. దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన విప్లవకారులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌని అయిలయ్య, శ్రీశైలం, బుర్కా చిన్నవెంకటయ్య, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు ఆశయాలు సాధిద్దాం

గార్ల: మండలంలో సీపీఐ అభివృద్ధికి ఎనలేని కృషిచేసి అమరుడైన కట్టెబోయిన వెంకటేశ్వర్లు ఆశయ సాధనకు యువత ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మద్దివంచ గ్రామంలో వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రాగం బాబూరావు, జంపాల వెంకన్న, బి శ్రీనివాస్, రాగం రమేష్, జనార్ధన్, పిచ్చయ్య, పురుషోత్తం, సక్రు, పుల్లయ్య, రాము, వెంకటేష్, వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

- ఘనంగా నిర్వహించిన భక్తులు
- ఆలయాల్లో పూజలు

డోర్నకల్: డోర్నకల్‌లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీహనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రైల్వే స్టేషన్ నుంచి పాతడోర్నకల్ మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. టెంపుల్‌లో పూజలు నిర్వహించిన అనంతరం సుభాష్‌వీధి మీదుగా గాంధీ సెంటర్ వరకు శోభాయాత్ర కొనసాగింది. గాంధీ సెంటర్‌లో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా విజయోత్సవ పూజలు

మహబూబాబాద్ రూరల్ : శ్రీరామ భక్త హనుమాన్ విజయోత్సవ రోజును పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని హనుమంతుని గడ్డ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో గురువారం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కాయితోజు సందీప్ శాస్త్రి అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరిపి, హనుమాన్ హోమం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గోగుల అనురాధరాజు, భక్తులు పాల్గొన్నారు.



గూడూరులో హనుమాన్ స్వాముల బైక్ ర్యాలీ

వైభవంగా శోభాయాత్ర

గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయం నుంచి గురువారం ఉదయం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల హనుమాన్ గురుస్వామి బీరం శ్రీపాల్‌రెడ్డి పిలుపు మేరకు ఉదయాన్నే స్వాములు ద్విచక్రవాహనాలపై సనాతన శివాలయం చేరుకున్నారు. అక్కడ నుంచి 100 మంది హనుమాన్ స్వాములు జై బోలో గొండగట్టు హనుమంతుడికీ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రధాన పట్టణ వీధుల గుండా బస్టాండ్ సెంటర్, యాదవనగర్, చెంద్రుగూడెం మీదుగా తిరిగి సనాతన శివాలయం చేరుకుంది. అనంతరం శివాలయ ప్రాంగణంలో హనుమాన్ మాళాధరుడు బీరం శ్రీపాల్‌రెడ్డి భక్తులందరికీ అన్నదానం చేశారు.



మహబూబాబాద్ రూరల్ : హనుమాన్ హోమంలో పాల్గొన్న భక్తులు

లక్ష్మీనారాయణస్వామి కల్యాణం

గార్ల: లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో గురువారం లక్ష్మీ సమేత నారాయణస్వాముల కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు. ప్రతిఏటా చైత్రశుద్ధ పౌర్ణమి రోజు కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ స్వాములకు పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ మండపానికి మేళతాళాలతో తీసుకొచ్చి ఆలయ పూజారి కేఎల్ఎన్ చార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం నిర్వహించారు. కల్యాణం సందర్భంగా పీటలపై బనుకు శ్రీనివాస్‌యాదవ్, బనుకు ఓబుల్‌రాజు దంపతులు కూర్చున్నారు. సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, రాంబాబు, బీరవెల్లి రంగారావు, లక్ష్మి పాల్గొన్నారు.



గార్ల: కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారి

నాగేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

తొర్రూరు: పట్టణంలోని నాగేంద్రస్వామి ఆలయ 17వ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి ఓలేటి గీతాచార్యులు, యాదగిరి ఆచార్యులుల ఆధ్వర్యంలో స్వామి వారికి క్షీరాభిషేకం, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం శాంతి కల్యాణాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపారపు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కల్లూరి నాగేంద్రాచారి, నాగశివప్రసాద్, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభం

వేసవి ఎండల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురువారం చలి వేంద్రాలను ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులకు పలువురు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఆర్టీసీ డిపోలో మంచినీటి ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు. పలువురు మాట్లాడుతూ.. పేదల దాహార్తిని తీర్చడం కోసం చలి వేంద్రాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న ఎస్సై



కేసముద్రంలో..

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలోని వివిధ మండలాలు, పలు గ్రామాల్లో పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బీజేపీ సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్‌లో మరింత ఉత్సాహంతో పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



కురవి: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పెద్దవంగరలో..



కేసముద్రం విలేజ్‌లో..

ప్రజల గుండెల్లో నుంచి రాహుల్ గాంధీని తీసేయలేరు



మాట్లాడుతున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి భహిష్కరించ గలరు కాని ప్రజల గుండెల్లో నుంచి కాదని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. సామాన్య ప్రజలపై భారం మోపుతూ కార్పొరేట్ శక్తులకు వేల కోట్లు మాఫీ చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై వేటు వేశారని ఆరోపించారు. అందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీలు బానోతు విజయరూప్‌సింగ్, ఈసం రమ, జెడ్పీటీసీ పుష్పలత, నాయకులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, మొగిళి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పేదలకు వరం



ఫత్తేపురలో మాట్లాడుతున్న శ్రీనివాస్

తొర్రూరు రూరల్: 'కంటి వెలుగు' పేదలకు వరమని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ఫత్తేపురంలో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీఫ్లోర్ లీడర్ ప్రారంభించారు. గుర్తూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మోత్కూరి రవీంద్రాచారి, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడెల్లి సోమనర్సమ్మ, వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, రవి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: అంధత్వ నివారణకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని మరిపెడ జెడ్పీటీసీ తేజావత్ శారద అన్నారు. మరిపెడ మండలం కోట్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలో మరిపెడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ అరుణతో కలిసి జెడ్పీటీసీ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కోట్యాతండా సర్పంచ్ తేజావత్ పూరి, నాయకులు బాలాజీనాయక్, సుమలత, వైద్యులు సతీష్, మల్లేష్, ఏఎస్ఎంలు విజయకుమారి, రోజామణి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. మండలంలోని బావోజిగూడెంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ అజ్మీరా బేబిరాణిరెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కోట కరుణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ హరినాథ్, శ్రీనివాస్, అజ్మీరా లాలు, నాగభూషణం, హన్మంతు, శంకర్, సుధాకర, వెంకన్న పాల్గొన్నారు.

జమిలి పోరాటాలే రణదివేకు అసలైన నివాళి



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న నాయకులు



నెల్లికుదురులో..

నెహ్రూసెంటర్: ఐక్య కార్మికోద్యమాలతో పాటు సామాజిక సమస్యలపై ఏకకాలంలో నిర్వహించే జమిలి పోరాటాలే కార్మికోద్యమ అగ్రనేత బీటీ రణదివేకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో రణదివే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. జీవితంలో స్వాతంత్ర్య పోరాటంతోపాటు అనేక కార్మిక, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహనీయుడని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల్ని కట్టు బానిసలుగా మారుస్తూ కులం, మతం పేరుతో కార్మికులను విభజిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మకుంట్ల నాగన్న, నాయకులు జనార్ధన్, గుట్టయ్య, వెంకన్న, శ్రీను, మహేష్, లక్ష్మణ్, లాలు, కాంతి పాల్గొన్నారు.

నెల్లికుదురు: భారత కార్మిక ఉద్యమ కెరటం బీటీ రణదివే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు అన్నారు. రణదివే వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి కార్మికులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. కార్యక్రమంలో ఎల్లయ్య, వెంకన్న, ఐలయ్య, పరమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో బీటీ రణదివే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య మాట్లాడుతూ.. సీఐటీయూ వ్యవస్థాపకుడు రణదివే కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో మాద మల్లయ్య, కుదురుపాక మహేష్, కోటయ్య, కట్ల క్రిష్ణయ్య, సేవ్యా, వీరభద్రం, మల్లేష్, రమేష్, యాకయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి

చిన్నగూడూరు: నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఉగ్గంపల్లిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు చెప్పే మోసపూరిత మాటలను నమ్మొద్దని, సైబర్ నేరాలకు గురైతే 1930కి ఫోన్ కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయరాదని, సందేశాలకు స్పందించరాదని తెలిపారు. బ్యాంకు అధికారులమంటూ కాల్ చేసి మాట్లాడి రుణాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మొద్దన్నారు. అనంతరం ఎస్సైని స్థానిక బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. పోలీస్ సిబ్బంది నరేష్, రేక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ జిల్లా కేంద్ర శివారు కాలనీల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డికి గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రేషపల్లి నవీన్ మాట్లాడుతూ.. దాసరి నాగభూషణరావు, ఖన్నన్న, కవిత, సీపీఐ కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలని, తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా నీటి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఇంటి నెంబర్లు లేని వారికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పురం భాగ్యమ్మ, రాణి, బాదావత్ పద్మ, రమేష్, నాగార్జున, దిలీప్, సత్యం, విజయ పాల్గొన్నారు.



చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

క్రైమ్ కార్నర్..

పీహెచ్‌సీలో బ్యాటరీల చోరీ



గార్ల: మండలంలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పీహెచ్‌సీలోని ఇన్‌వర్టర్‌కు చెందిన 2 బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం విధులకు వచ్చిన వైద్యసిబ్బంది చూసి విషయాన్ని డాక్టర్ అవినాష్‌కు తెలిపారు. బ్యాటరీల విలువ రూ.32,000 వుంటుందని డాక్టర్ పేర్కొన్నారు. ఈమేరకు డాక్టర్ గార్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై బానోత్ వెంకన్న సంఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

తాళాలు పగులగొట్టి..

దంతాలపల్లి: తాళాలు పగులగొట్టి ఇంట్లో చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రంలోని సూర్యపేట రోడ్డులో నివాసం ఉంటున్న అక్కిరెడ్డి లింగారెడ్డి దంపతులు ఈనెల 1న తన ఇంటికి తాళంవేసి హైదారబాద్ వెళ్లారు. గురువారం మధ్యాహ్నం తిరిగి వచ్చి ఎదుట షటర్ తీసి చూడగా ఇంటి వెనుక గది తాళాలు పగులకొట్టి ఉంది. బీరువాను పరిశీలించగా.. అందులోని.. 130 గ్రాముల వెండి, రూ.1,500, గ్లామర్ బైక్ చోరీ జరిగినట్లు లింగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

పది మంది బైండోవర్

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులోని సర్వే నంబర్ 255/147/ఏ లోగల భూమి తమదని కొందరు, ఆ భూమి తమదని ఇంకొంతమంది తరచూ ఘర్షణలు పడుతుండగా అందులో పది మందిని తహసీల్దార్ ఎదుట గురువారం బైండోవర్ చేశామని టౌన్ సీఐ సతీష్ తెలిపారు. సదరు భూమి విషయంలో ఇరువర్గాల వారు గొడవలు పడుతుండగా శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని వివరించారు. దీంతో ఒక్కొక్కరికి రూ.ఒక లక్ష పూచికత్తు చొప్పున తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని, భవిష్యత్ కాలంలో వారు ఎలాంటి గొడవలకు దిగినా సరే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బైండోవర్ చేసిన వారిలో లాకావత్ తారాచండ్, తేజావత్ మంగీలాల్, బోడ శంకర్, గుగులోత్ మంగీలాల్, ఎస్.కే.సలీం, భూక్యా సీనా, లూనావత్ సిరినాయక్, జాటోత్ రవి, భూక్య హేమ్లా, భూక్య నాగమణి ఉన్నారని వెల్లడించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

డోర్నకల్: మండలంలోని హూన్యాతండా శివారు రాముతండాకు చెందిన వృద్ధురాలు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. డోర్నకల్ ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాముతండాకు చెందిన గుగులోత్ వాలి(90)ను గత నెల 25న కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహపంపై గొల్లచర్లలోని ఆస్పత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యంలో జారిపడి తీవ్రగాయాలపాలైంది. ఖమ్మంలోని మమతా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

రైతుల వినతి

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లిలోని ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా బావిని తీస్తున్నారని, ఆ పనులను ఆపాలని గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రైతులు నర్సయ్య, వెంకటయ్య, వీరన్న, వెంకన్నలు వినతి పత్రాన్ని అందజేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని ఇస్లావత్ తండా(సింగారం)లో ఐటీడీఏ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్ గురువారం ప్రారంభించారు. మంగమ్మ, సురేష్, కిషన్, శశి కుమార్, భద్రు, నవీన్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న ప్రజాప్రతినిధులు

గంగారం : గంగారం మండలంలోని తిరుమగండి గ్రామానికి చెందిన బానోత్ బాలాజీకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ ఎస్.సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ, మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు గురువారం అందించారు. నాయకులు వాసం సాంబయ్య, ఈసం భిక్షపతి, తాటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

కేసముద్రం: చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని అప్పుడే బంగారు భవిష్యత్ ఉంటుందని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెనుగొండలో పీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విజేతగా నిలిచిన నాయక్‌పల్లి టీంకు మొదటి బహుమతిని అందజేశారు. అశోక్, మొగిలిప్రసాద్, వెంకన్న, ప్రవీణ్, క్రాంతి, ఉమేష్ పాల్గొన్నారు.

జిరాక్స్ సెంటర్ల మూసివేత

గూడూరు: పదో తరగతి పరీక్ష పత్రాల లీకేజీని గుర్తించిన జిల్లా అధికారుల ఆదేశానుసారం తహసీల్దార్ అశోక్‌కుమార్ మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లను గురువారం మూసి వేయించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు సెంటర్లను తెరవొద్దని నిర్వాహకులను ఆదేశించారు.

పాఠశాలలో ఆరోగ్య దినోత్సవం

కేసముద్రం: మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో 75 వసంతాల ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేసినట్లు హెచ్‌ఎం కొడిపాక రమేష్ తెలిపారు. అనంతరం ఆశ వర్కర్లను, జీపీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

గార్ల: ఇంటికి వెళ్లి కూలీ డబ్బులు అడిగినందుకు ఓ వ్యక్తిపై తల్లి, కుమారుడు కలిసి కర్రతో దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న గురువారం తెలిపారు. గార్లకు చెందిన ఎం.శంకర్, డి.ఉపేందర్‌లు ఓ కాంట్రాక్టర్ వద్ద కూలీ పనులకు వెళ్లారు. పని ముగిసిన అనంతరం ఉపేందర్ ఇంటికి వెళ్లి శంకర్ కూలీ డబ్బులు అడుగగా కాంట్రాక్టర్ ఇవ్వలేదని ఉపేందర్ సమాధానం చెప్పారు. ఈ విషయంలో ఇరువురి మధ్య గొడవ జరుగుతుండగా ఉపేందర్ తల్లి అడ్డురాగా, శంకర్ ఆమెను సైతం బూతులు తిట్టాడు. దీంతో ఉపేందర్ ఇతని తల్లి సుక్కమ్మ కలిసి శంకర్‌పై కర్రతో దాడిచేశారు. శంకర్ తలకు తీవ్రగాయాలయ్యాయి. శంకర్ ఫిర్యాదు మేరకు తల్లి, కుమారుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న పేర్కొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రెడ్యానాయక్

కురవి: నేడు(శుక్రవారం) సీరోలు మండల కేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. గురువారం సీరోలులో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఇంటి నుంచి ఆత్మీయ సమ్మేళనానికి తరలించాలన్నారు. నాయకులు తోట లాలయ్య, శ్రీదేవి, రామనాథం, భిక్షమయ్య, రమేష్, పెద్ది వెంకన్న, మక్కల వెంకన్న, గోపన్న, తగరం వెంకన్న పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్ నిర్మించాలని మంత్రికి వినతి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో వర్షాల కారణంగా కొట్టుకుపోయిన పాలేరు వాగుపై చెక్‌డ్యామ్‌ను నిర్మించాలని బీఆర్ఎస్ నాయకుడు తేజావత్ భరత్‌కుమార్ హైదరాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌కు గురువారం వినతి పత్రాన్ని అందజేశాడు. పాలేరు చెక్ డ్యామ్‌పై వందల మంది గిరిజన వ్యవసాయ కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. చెక్‌డ్యాం కొట్టుకొని పోయి నీరు నిల్వ ఉండడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వాగుపై చెక్‌డ్యాం పునర్నిర్మించాలని కోరారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న భరత్